purāna pātralapai kottavelugu | lohiya itihāsā vyāsālu

'హిందుత్వ' అంటే రాముడు, కృష్ణుడు, శివుడు తదితర పురాణపురుషులనూ, దేవుళ్ళనూ శిలావిగ్రహాలను చేసి గుళ్లల్లో ప్రతిష్ఠించి పూజించడమేనా? పురాణ, ఇతిహాసాలను పూజాగ్రంథాలుగా మార్చి విచ్చుకత్తులతో కాపలా కాయడమేనా?

వాటిని మథించి నేటి సామాజిక, రాజకీయ, సాంస్కృతికజీవనానికి పనికొచ్చే విలువలను సంగ్రహించుకునే బదులు; వాటి పరిరక్షణ పేరుతో అసహనం, మూఢత్వం, హింస విర్రవీగే మార్గాన్ని అనుసరించడమేనా?

కానే కాదని ఇందులోని లోహియా పౌరాణిక భావధార గంట కొట్టి హెచ్చరిస్తుంది. నిజమైన హిందుత్వచింతన ఎలాంటిదో, పౌరాణిక పాత్రలు ఆధారంగా అక్షరక్షరంలోనూ బోధిస్తుంది.


హింసా, వెలి, వివక్షలే మంత్రాలుగా వైవిధ్యంపైనా, అసమ్మతిపైనా ఉక్కుపాదం మోపే ఆధిపత్యధోరణుల వేళ్ళు ఎంత లోతున వ్యాపించి ఉన్నాయో కూడా చెబుతుంది. ఇది దేశవిచ్ఛిత్తికే కానీ ఐక్యతకు ఎంతమాత్రం దోహదం చేయదని నిర్ద్వంద్వంగా ఘోషిస్తుంది.

స్వాంతంత్ర్యోద్యమంతో సహా రాజకీయ, సామాజికక్షేత్రాలలో క్రియాశీలంగా పనిచేస్తూనే పురాణ, ఇతిహాసాలను లోతుగా తడిమి నేటి కాలానికి అవసరమైన అన్వయాలను పొందుపరుస్తూ సరికొత్త చూపుతో రామమనోహర్ లోహియా అందించిన కొత్త వెలుగు ఈ వ్యాసాలు.

పురాణపాత్రలపై కొత్తవెలుగు • లోహియా ఇతిహాస వ్యాసాలు

పురాణపాత్రలపై

# కొత్తవెలుగు



## లోహియా ఇతిహాస వ్యాసాలు